



EVENING EDITION

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
మంగళవారం
30 ఏప్రిల్ 2024
పేజీలు: 02



## 5 రోజుల్లో రూ.3 లక్షల కోట్లు ఎగసిన మస్క్ సంపద

టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంపద ఇటీవల గణనీయంగా పెరిగింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఆయన 37.3 బిలియన్ (దాదాపు రూ.3.11 లక్షల కోట్లు) డాలర్లు ఎగశాయి. 2022 మార్చి తర్వాత ఒక వారం వ్యవధిలో ఆయన ఈ స్థాయిలో లబ్ధిపొందడం తొలిసారి. 2020, 2021లో భారీ పెరిగిన ఆయన సంపద ట్విటర్ కొనుగోలు తర్వాత ఒక దశలో క్రమంగా క్షీణించిన సంగతి తెలిసిందే. సోమవారం టెస్లా షేర్లు భారీగా పుంజుకున్నాయి. చైనాలో 'ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్' సిస్టమ్‌ను అమలు చేసేందుకు సూత్రప్రాయ ఆమోదం లభించిందనే వార్తలు షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. అలాగే త్వరలో అందుబాటు ధరలో కారును తీసుకురానున్నమనే ప్రకటన కూడా దన్నుగా నిలిచింది. సోమవారం ఒక్క సెషన్‌లోనే మస్క్ సంపద 18.5 బిలియన్ డాలర్లు ఎగబాకింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీలోని ఏ సంపన్నుడికైనా ఇది 13వ అతిపెద్ద మార్కెట్ ఆధారిత రోజువారీ లాభం. మస్క్ ప్రస్తుతం 202 బిలియన్ డాలర్లతో అత్యధిక సంపద కలిగిన మూడో వ్యక్తిగా కొనసాగుతున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ (217 బి.డా), జెఫ్ బెజోస్ (203 బి.డా) వరుసగా తొలి, ద్వితీయ స్థానంలో ఉన్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎదురుకాల్పులు..

### ఏడుగురు మావోయిస్టులు హతం

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ బుల్లెట్ల వర్షం కురిసింది. పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. నారాయణ్‌పూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దుల్లోని అడవుల్లో ఈ కాల్పులు చోటు చేసుకున్నట్లు పోలీసులు ధృవీకరించారు. కాల్పుల్లో చనిపోయిన ఏడుగురు మావోయిస్టుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. పలువురు మావోయిస్టులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలోని తెక్‌మేట అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమైనట్లు పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్, డీఆర్‌జీ దళాలు సంయుక్తంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టాయి.

## తెలంగాణ పదో తరగతి

# ఫలితాలు విడుదల

## నిర్మల్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్

### జూన్ 3 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

### మే 16 లోగా ఫీజు చెల్లించాలి

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. తెలంగాణకు సంబంధించిన పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో



వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. అయితే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## నాగ చైతన్యతో పూజా హెగ్డే?

అక్కినేని నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా చందూ మొండేటి డైరెక్షన్ లో చేస్తున్న భారీ చిత్రం "తండేల్". ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 20న రిలీజ్ కాబోతుంది. ఐతే, ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే, చైతు విరూపాక్ష సినిమాతో పేరు తెచ్చుకున్న కార్తీక్ దండుతో మరో ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఐతే, పూజా హెగ్డే ఈ చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించబోతోంది. కాకపోతే, పూజా హెగ్డే ఈ చిత్రంలో నటిస్తోంది అని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అక్టోబర్ నుంచి ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని అప్ డేట్ ల కోసం మా సైట్ ను చూస్తూనే ఉండండి.






## మాకు 400 సీట్లు పక్కా!



024 లోక్‌సభ ఎన్నికల రెండో దశ ఓటింగ్ పూర్తైంది. ఇప్పుడు మూడో దశ ఓటింగ్ మే 7వ తేదీన జరగనుంది. ఇందుకోసం రాజకీయ పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అస్సాంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్షాల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న మాటలు నిరాధారమని అన్నారు. ఈ రెండు దశల తర్వాత, మా పార్టీ అంతర్గత అంచనా ప్రకారం.. బీజేపీ, దాని మిత్రపక్షాలు కలిసి 100 స్థానాలను దక్కించుకున్నట్లు తెలుస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో 400 సీట్లు దాటాలనే మా లక్ష్యం వైపు దూసుకుపోతున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని అమిత్ షా అన్నారు. SC,ST, OBCలకు రిజర్వేషన్లు ఉండటానికి బీజేపీ ఎప్పుడు మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లలో తీవ్ర అన్యాయం చేసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు.. దాని కారణంగా OBC రిజర్వేషన్లు తగ్గించబడ్డాయి.. ఆ తర్వాత కర్ణాటకలో రాత్రికి రాత్రే ఎలాంటి సర్వే లేకుండానే ముస్లింలందరినీ ఓబీసీ కేటగిరీలో పెట్టి వారికి 4 శాతం రిజర్వేషన్ కోటాను కేటాయించడం వల్ల వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లలో కూడా కోత విధించబడిందని అమిత్ షా వెల్లడించారు.

## కోవిషీల్డ్ టీకాతో ప్రమాదకరమైన సైడ్ ఎఫెక్ట్

యూకేకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఆస్ట్రాజెనెకా సంచలన ప్రకటన చేసింది. తమ కోవిడ్ 19 వ్యాక్సిన్ వల్ల అరుదైన సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని అంగీకరించింది. థ్రాంబోసైటోపెనియా సిండ్రోమ్ అనే దుష్ప్రభావానికి కారణమవుతుందని తెలిపింది. కాగా, థ్రాంబోసిస్ రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గడానికి కారణమవుతుంది. ఈ వ్యాక్సిన్ ను సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కోవిషీల్డ్ పేరుతో చాలా మంది భారతీయులకు ఇచ్చింది.




## హ్యాపీ బర్త్ డే రోహిత్ శర్మ

భారత కెప్టెన్ రోహిత్ శర్మ మంగళవారంతో 37 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. అర్ధరాత్రి తన భార్య, సహచరులతో కలిసి పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకున్నాడు. రోహిత్ ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నాడు. అతను తన పుట్టినరోజున మ్యాచ్‌కు మైదానంలోకి దిగడం కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ముంబై జట్టు లక్నో చేరుకుంది. మ్యాచ్‌కు ముందు అర్ధరాత్రి తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకున్నాడు. రోహిత్ తన భార్య, ముంబై ఇండియన్స్ సహచరులతో కలిసి అర్ధరాత్రి కేక్ కట్ చేశాడు. ఆయన పుట్టినరోజు వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. అందులో అతని ముఖంలో పెద్ద చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తుంది. వైరల్ అవుతోన్న ఫొటోలో రోహిత్‌తో పాటు అతని భార్య రితికా సజ్‌దే, సూర్యకుమార్ యాదవ్, అతని భార్య దేవిషా కనిపించారు. అయితే వైరల్ ఫొటోలలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఎక్కడా కనిపించలేదు.



## విజయవాడలో విషాదం.. ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి

విజయవాడలో విషాదం నెలకొంది. ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి చెందారు. డాక్టర్ డి. శ్రీనివాస్ ఇంటి బయట ఉరేసుకున్నాడు. ఇంటి లోపల శ్రీనివాస్ భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి విగతజీవులుగా పడి ఉన్నారు. శ్రీనివాస్ ఉరేసుకోవడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ఐదు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై జేడీ(ఎస్) వేటు

అశ్లీల వీడియోల వ్యవహారంలో జేడీ(ఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. కర్నాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ప్రజ్వల్ రేవణ్ణపై వేటు వేస్తున్నట్టు ఆ పార్టీ మంగళ వారం అధికారికంగా వెల్లడించింది. పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యాలకు పాల్పడి నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ యువ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రి మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నిర్ణయించి నట్టు మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి అంతకుముందు వెల్లడించారు.

## కోటాలో మరో నీట్ విద్యార్థి ఆత్మహత్య

రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. తాజాగా మరో విద్యార్థి తనువు చాలించాడు. అదే రాష్ట్రానికి చెందిన భరత్ అనే విద్యార్థి నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)కి సన్నద్ధమవుతున్నాడు. కోటాలోని ఓ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ తీసుకుంటున్న భరత్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
EVENING EDITION 4 PM



# లాభాల్లో స్టాక్ మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలు భారత్‌కు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:18 గంటల సమయంలో సెన్సెక్స్ 114 పాయింట్ల లాభంతో 74,785 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 24 పాయింట్లు పెరిగి 22,668 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.49 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, టైటన్, టెక్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ, టాటా స్టీల్, ఎం అండ్ ఎం, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి.



## పెళ్లి కారుపై పడిన ట్రక్కు
# ఆరుగురు మృతి

బీహార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ట్రక్కు టైర్ పేలి పెళ్లి కారుపై పడటంతో అక్కడికక్కడే ఆరుగురు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. భాగల్‌పూర్‌లోని ఘోఘా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమాపూర్ గ్రామ సమీపంలో 80వ జాతీయ రహదారిపై ట్రక్కు టైరు పేలింది. ఆ సమయంలో ఆ రోడ్డుపై ముంగేర్ నుంచి కహల్‌గావ్‌కు వెళుతున్న కారుపై ట్రక్కు బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో కారులో చిన్నారి సహ ఆరుగురు మృతి చెందారు. ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పెళ్లి కారుగా గుర్తించారు. సమీపంలో ఉన్న స్థానికులు.. సంఘటనాస్థలికి చేరుకుని శిథిలాల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఒకేసారి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఆస్పత్రి ఆవరణం బంధువుల రోదనతో మిన్నంటింది. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## రెండు వేర్వేరు ఘటనల్లో
# 11 మంది దుర్మరణం

దేశంలో రహదారులు రక్తమోడాయి. కేరళ, బీహార్ రాష్ట్రాల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటన సుమారు 11 మంది దుర్మరణం పాలయ్యారు. బీహార్‌లోని బగల్పూర్‌లో ఓ ట్రక్కు ఎస్‌యూవీ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఆమపూర్ గ్రామంలోని గోఘా పోలీసు స్టేషన్ పరి జాతీయ రహదారి 80పై సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చేసుకుంది. ముంగేర్‌లోని ధాపరి నుంచి కహల్‌గావ్‌లోని శ్రీమత్‌పూర్‌లో జరుగుతున్న ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు కొందరు ఎస్‌యూవీలో బయలుదేరార కారు గోఘా పోలీసు స్టేషన్ పరిధిలోకి రాగానే.. రాడ్‌ల లో లారీ టైర్ పేలడంతో కారుపై బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో అ ఉన్న స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల కి చిక్కుకుపోయిన వారిని బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



## శరద్ పవార్‌పై
# ప్రధాని విమర్శలు

తనకు విజయం లభించకపోతే.. ఇతరుల మంచి పనులను కూడా శరద్‌పవార్ చెడగొడతారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా మల్షిరాస్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయానికి ఏమీ చేయలేదని ఎన్సీపీ (ఎస్పీ) అధినేతపై ప్రధాని విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. ఆయన రైతుల అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు. మహారాష్ట్రలోని అగ్రనాయకుడు ఒకరు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా చేసిన రోజుల్లో రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయలేదని పవార్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా విమర్శించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు బకాయిలు కోసం రైతులు చెరకు కమిషన్ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందన్నారు. "రాష్ట్రంలో ఓ ఆత్మ సంచరిస్తోంది (శరద్ పవార్‌ను ఉద్దేశిస్తూ). దానికి విజయం దక్కకపోతే ఇతరులు చేసిన మంచిని కూడా చెడగొడుతుంది. దాని చర్యలకు మహారాష్ట్ర ఓ బాధిత రాష్ట్రం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఓట్లను వృథా చేసుకోవద్దూ..

"ఆ నాయకుడు 45 ఏళ్ల క్రితమే ఈ గేమ్‌ను ప్రారంభించారు. స్వలాభం కోసం రాష్ట్రాన్ని అస్థిర పర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫలితంగా మహారాష్ట్రలోని చాలా మంది ముఖ్యమంత్రులు తమ పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు" అని మోదీ ఆరోపించారు. లోక్‌సభలో సాధారణ మెజారిటీకి అవసరమైన కనీస స్థానాల్లో పోటీ చేయని వారిని ఎన్నుకుని ఓట్లను వృథా చేసుకోవద్దంటూ ప్రజలను ప్రధాని కోరారు. దేశంలో బలమైన ప్రభుత్వం ఉన్నట్లయితే.. అది వర్తమానంతో పాటు భవిష్యత్తుపై దృష్టి సారించగలదని ప్రధాని పేర్కొన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పనితీరు.. 10 ఏళ్లలో మోదీ సర్కార్ అభివృద్ధి మధ్య తేడాను గమనించాలన్నారు. పేదరిక నిర్మూలన గురించి హస్తం పార్టీ చెప్పేవన్నీ ఉత్తిమాటలేనని ఎద్దేవా చేశారు. పదేళ్లలో తమ ప్రభుత్వం 25 కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తి కలిగించిందని.. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తోందని పేర్కొన్నారు.

## భారత్‌లో నథింగ్ ఫోన్ 2ఏ
# స్పెషల్ ఎడిషన్

ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థ నథింగ్.. నథింగ్ ఫోన్ 2ఏ ప్రత్యేక ఎడిషన్ ను ఎట్టకేలకు సోమవారం భారత్‌లో విడుదల చేసింది. నేవీ బ్లూ రంగులో దీన్ని తీసుకొచ్చారు. ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయానికి అందుబాటులో ఉంది. దీన్ని కేవలం భారత కస్టమర్ల కోసమే రూపొందించారు. మే 2 నుంచి దీని విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఫోన్ 2 వేరియంట్లలో లభించనుంది. 8జీబీ+128 జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్+256జీబీ స్టోరేజ్‌తో వస్తోంది.






## మహీంద్రా నుంచి
# ఎక్స్‌యూవీ 3XO

ప్రముఖ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎక్స్‌యూవీ 300 ఫేస్ లిఫ్ట్ కారు XUV 3XOను దేశీయ మార్కెట్లోకి లాంచ్ చేసింది. దీని ధర రూ.7.49 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఎక్స్‌యూవీ 300తో పోలిస్తే ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ పరంగా కొన్ని మార్పులు చేశారు. ఇందులో 360 కెమెరా, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ రియర్ ఏసీ వెంట్స్ ఉన్నాయి. 6 ఎయిర్‌బ్యాగ్స్ ఉన్నాయి. ఇది 3 రకాల ఇంజిన్ ఆప్షన్లతో వస్తోంది.



## భోపాల్ ఎయిర్‌పోర్ట్‌కు
# బాంబు బెదిరింపులు

దేశంలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. సోమవారం ఉదయం రాజస్థాన్‌లోని జైపూర్, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, గోవా విమానాశ్రయాలకు ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఎయిర్‌పోర్ట్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ విమానాశ్రయానికి గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. దీంతో వెంటనే ఎయిర్‌పోర్ట్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టినట్లు గాంధీ నగర్ పోలీసులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ విశాల్ కుమార్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



## స్క్రిప్ట్ వినకుండానే "బాక్" కి
# ఓకే చెప్పిన రాశీ ఖన్నా

అరణ్మనై తమిళ చిత్రసీమలో ఒక హిట్ ఫ్రాంచైజీ. ఈ ఫ్రాంచైజీలోని నాల్గవ భాగం మే 3న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది మరియు ఈ చిత్రానికి సాలిడ్ బజ్ ఉంది. సుందర్ సి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తమన్నా మరియు రాశి ఖన్నా కథానాయికలుగా నటించారు. తెలుగు వెర్షన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో గ్రాండ్ గా జరిగింది. ఈ చిత్రం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సుందర్ సి తనను పిలిచినప్పుడు స్క్రిప్ట్ వినలేదు అని, ఫ్రాంచైజీలో భాగం కావాలని కోరుకున్నట్లు తెలిపింది. రాశి ఖన్నా దక్షిణాదిలో సాలిడ్ హిట్ కోసం ఎదురు చూస్తోంది. ఈ బాక్ చిత్రం పై చాలా ఆశలు పెట్టుకుంది. మరి తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.



